# చుక్కలతో చెప్పాలని

పండువెన్నెల పిండి ఆరబోసినట్లుగా ఉంది. విరబూసిన చెట్లు గాలికి తలలు ఆడిస్తున్నాయి. కొబ్బరి చెట్ల ఆకుల సందుల్లోంచి వెన్నెల మాధురి మొఖంమీద వింతైన డిజైన్‌తో దోబూచులాడుతోంది. మాధురి ఒడిలో తలపెట్టుకొని పడుకున్న సునీల్ మాధురి మొఖాన్ని తదేకంగా చూస్తున్నాడు.

''మధూ! అందమైన నీ మొఖాన్ని చూస్తూ ఎంతసేపైనా ఇలాగే ఉండగలను'' మృదువుగా ఆమె బుగ్గమీద చిటికెవేస్తూ అన్నాడు సునీల్.

''ఆ విషయాన్ని నేనెప్పుడో గుర్తించాను స్వామీ!'' కొంటెగా అంది మాధురి.

''మధూ!...'' అంటూ ఒళ్లోంచి లేచి ఆమె భుజాలమీంచి చేతులు వేసి దగ్గరకు లాక్కున్నాడు.


''నిన్ను ఇంతదూరంగా చూస్తూ కాలం గడిపే ఓపిక నాకులేదు'' తలవంచుకొంది మాధురి మధుర భావనలతో.

తన చూపుడు వేలు గడ్డంకింద ఉంచి మెల్లగా ఆమె మొఖాన్ని పైకెత్తి ''కృష్ణుడిలా నిన్నెప్పుడో ఎత్తుకొని పారిపోతా'' కళ్లల్లోకి సూటిగా చూస్తూ అన్నాడు. సిగ్గుతో తలదించుకుంది మాధురి.

''కాలేజీలో అందరిముందు నాతో అన్నన్ని కబుర్లు మాట్లాడతావ్. ఒంటరిగా ఉన్నప్పుడు నాదగ్గర ఒక్కమాటైనా మాట్లాడవేం?''

''నిన్ను చూసేసరికి మాట్లాడాలనుకున్నవన్నీ మర్చిపోతాను నీల్'' నవ్వింది.

ఆ నవ్వుముందు వెన్నెల డిమ్మైంది.



''మాడు మాధురీ! మీవాళ్లు మావాళ్లు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా మనమిద్దరం ఎలాగైనా ఒకటైపోవాలి. కానీ...''

''ఏమిటీ నీల్! ఏమిటి అభ్యంతరం. నీకు నేనంటే ఇష్టం. నాకు నువ్వంటే ఇష్టం. ఇద్దరం ఈరోజే ఉద్యోగాల్లో చేరాము. ఒకరం కాకపోయినా ఇంకొకరమైనా మన సంసార రథాన్ని నడుపుకోగలం. మరింక దేనికి భయం. ఏమిటి నీ అనుమానం. చెప్పు నీల్. నాకేమిటో భయంగా ఉంది'' ఆత్రుతగా అతని భుజంమీద చెయ్యివేసింది.

నెమ్మదిగా తన భుజంమీద ఉన్న ఆ చెయ్యి తీసేస్తూ అన్నాడు సునీల్ ''ఏమీలేదు మాధురీ! మనిద్దరం జీవిత భాగస్వాములము

# ప్రేమలోకంలో సరదాకి సరిహద్దు లేదు సుమా!

## డా॥ దాశరథి విజయలక్ష్మి



దాశరథిపై సమగ్ర పరిశీలనం చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి తెలుగులో డాక్టరేట్ పట్టాపొందాను. హైదరాబాద్‌లో మాడపాటి హనుమంతరావు బాలికా పాఠశాలలో ఉద్యోగం చేస్తున్నాను. సాహిత్యం అంటే అభిలాష. రేడియోలో టీ.వి.లో అప్పుడప్పుడు 'కంఠ'దానం చేస్తున్నాను. కథలు గ్రంథాలు రాస్తూనే ఉంటా!

—డా. దాశరథి విజయలక్ష్మి

కాబోతున్నాం. అలాంటప్పుడు మనిద్దరి మధ్యా ఎలాంటి రహస్యాలు ఉండకూడదు. పెళ్ళయ్యాక బాధపడటంకన్నా.. ముందే.... అంటే తర్వాత తెలుసుకొని వాటివల్ల జీవితాంతం బాధపడేకన్నా స్నేహితులుగా విడిపోవటం మంచిది అని నా అభిప్రాయం'' సలహాని అడుగుతున్నట్లుగా ఉంది అతని పద్ధతి.

అతని ముఖం చూస్తే ఆ మసకవెన్నెట్లో భావాన్ని చదవటానికి వీలులేనట్లుగా ఉంది. కానీ సునీల్ చెప్పబోయే ఆ రహస్యం తను భరించగలదా? భరించి అతన్ని వివాహం చేసుకోగలదా! అతనికే ఈ పరిస్థితి ఎదురైతే ఏం చేస్తాడు? ఏమో! సునీల్ తనకు నచ్చాడు.

అతని గతచరిత్ర తనకు అనవసరం. ప్రస్తుతం తనకు సునీల్ కావాలి. ఆలోచనా తరంగాలలో మునిగివుంది మాధురి.

''మాధురీ చూశావా నేను నీకు ముందే ఈ విషయం చెప్పాలనుకోవటం మంచిదైందనుకుంటాను!''

''కానీ మన నరనరాల్లో భారత సంస్కృతి జీర్ణమైపోయివుంది. ఒక్కొక్కప్పుడు అది పైకి ఉబికి వస్తుంది. మనమెంత మంచిగా, ఆదర్శంగా ఉందామనుకున్నా మనల్ని అలా ఉండనీయదు.''

''అంటే నన్ను నువ్వు స్వీకరించలేవా?''

''అదేమిటి మాధురీ నువ్వు నన్ను స్వీకరించలేవేమో అని నేననుకుంటున్నాను'' తన భర్త కాని, ప్రియుడుకాని వేరే స్త్రీ 'అందంగా ఉంది' అంటే ఏ స్త్రీ భరించలేదు. అదీ తన భార్యకానీ, ప్రేయసికానీ వేరే పురుషుణ్ణి చూసినా, మాట్లాడినా ఏ మగాడు భరించలేడు. కాదంటావా?''

''అవన్నీ ఇప్పుడెందుకు?'' మెల్లగా అంది.

''అసలు సంగతి చెప్పనీ. నాకు ఇంతకు ముందే ఇంకో అమ్మాయితో పరిచయం ఉంది. ఆ అమ్మాయి వలన నాకు ఒకటి అంటుకుంది.''

''ఏమిటి?''

దో. అప్పుడో ఆలోచనలో పడ్డావ్!''

''లేదు సునీల్. అలా అనుకోకు''

''చూడు నన్ను అంటే అందాన్ని, చదువుని చూసి నన్ను ప్రేమించావ్. అవునా?''

''నువ్వుకూడా అంతేగా''

''ప్రతి మనిషి వెనుక కొంత చరిత్ర ఉంటుంది. అలానే నా జీవితంలోనూ కొన్ని సంఘటనలు జరిగాయి. సారీ, చెప్పకూడని సంగతే అయినా చెప్పాల్సి వస్తోంది. నీలాంటి మంచి అమ్మాయిని మోసం చేయలేకపోతున్నాను. మనం విడిపోవటమే మంచిదేమో'' విచారంగా అన్నాడు. ఇంతకుముందు తను చూసిన సునీల్‌కి ఈ సునీల్‌కి ఎంత తేడా. నిజంగా సునీల్ జీవితంలో ఇంత రహస్య సంఘటన ఉందా? ఆలోచించాల్సిందే. బుగ్గమీద వేలు పెట్టుకొని విచారంగా మొఖంమార్చి వినటానికి రెడీ అయి కూర్చుంది. ఎంతసేపటికి అతను చెప్పకపోవటంతో తనే అంది. ''మనకు కావల్సింది మన గత చరిత్రలు కావు. నాకు నువ్వు, నీకు నేను కావాలని మనస్ఫూర్తిగా అనుకున్నప్పుడు ఎలాటి సంఘటనలూ మనల్ని వేరు చేయలేవు.''

''అది ఎంత భయంకరమైన జబ్బో మొన్న డాక్టర్ని కలిశాకకానీ తెలియలేదు. ఆ వ్యాధి బాగా ముదిరిపోయిందట కూడా. కానీ మధూ! నిన్ను విడిచి ఉండలేను. కానీ నేను నిజంగా నిన్ను ప్రేమించినవాడినైతే నీకు దూరంగా ఉండటం మంచిదనిపిస్తోంది. చూడు మధూ!

ఒకవైపు నీమీద మనసుతో నా మనసు ఆగటంలేదు. కానీ అనుక్షణం నన్ను వేధించే ఆ రోగం నేను నీకు దూరంగా ఉండాలని, ఆ విధంగానైనా నా ప్రేమని రుజువు చేసుకోమని నా కర్తవ్యాన్ని గుర్తుచేస్తుంది. మధూ! ఇటుచూడు ఎప్పటికీ ఈ సునీల్‌ని మర్చిపోవుకదూ!''

''ఏమిటి సునీల్! నువ్వంటున్నది. నీకు జబ్బా. నేను నమ్మను. ఎవరైనా వింటే నవ్వుతారు''.

''అది ఎవరికీ కనిపించనిది. కానీ లోలోపలే మనిషిని హరించివేస్తుంది.''

''ఆపు సునీల్! నీకా జబ్బుంటే నాతో ఎందుకు చెప్పలేదు. మందులు వాడితే ఈ పాటికి తగ్గిపోయేదిగా'' ఆమె గొంతు గాద్గదికంగా ఉంది. వెన్నెలకాంతి ఆమె కళ్లల్లో ఉన్న నీళ్ళలో ఒక్కసారి మొఖం చూసుకుంది.

''లేదు మాధురీ! ఆ విషయం నీకు ముందే చెబితే నీవు నాకు దూరమైపోతావని. కనీసం నీతో మాట్లాడుతూ అయినా జీవితం గడపవచ్చునని ఆ విషయం చెప్పలేదు. నా దురాశకు

నన్ను క్షమించు మధూ!''

''నీల్ నువ్వు ఎలాంటి వాడివైనా తిరుగుబోతువైనా, తాగుబోతువైనా నీలో ఎలాంటి భయంకరమైన రోగాలున్నా నేను నిన్ను వదిలి ఉండలేను. నాకు నువ్వు కావాలి'' అతని గుండెల్లో తలదూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది.

''ఛ ఏంటి మాధురీ చిన్నపిల్లలా. లే కళ్ళు తుడుచుకో'' ఆమె తలనిమిరాడు. కళ్ళనీళ్లు తుడిచాడు.

రెండు నిమిషాలు అలానే కూర్చుంది మాధురి.

ఒక నిశ్చయానికి వచ్చినదానిలా ఇలా అంది.

''చూడు సునీల్. నువ్వు మగాడివి కాబట్టి నీ విషయాన్ని దాచుకోకుండా చెప్పగలిగావు. కానీ నేను ఆడదాన్ని ఏ విషయాన్నీ చెప్పలేను. చెప్పను.నీ హృదయంలో స్థానం నాకు ఎప్పటికీ వుండాలి. వస్తాను సునీల్'' లేచి వెళ్ళిపోబోయింది.

''మాధురీ ఆగు...'' ఆమె పొడుగాటి జడ పట్టుకొని ఒక్క గుంజు గుంజాడు. ఒక్కసారి వచ్చి అతని వళ్ళోపడ్డది మాధురి.

''వదులు సునీల్. నా సంగతి నీకు తెలీదు.''

''ఫర్వాలేదు ఎలాంటి విషయమైనా వినగలను చెప్పు''

''వద్దు సునీల్! నీ హృదయం ఆ దెబ్బను తట్టుకోలేదు. నా స్వార్థం కోసం నిన్ను నాశనం చెయ్యలేను. వద్దు సునీల్ మనమెప్పటికీ ప్రేమికులుగానే ఉండిపోదాం. కానీ భార్యాభర్తలం కాలేము.''

''మధూ! అప్పటినుంచీ నన్ను వదిలి ఉండలేవని ఇప్పుడు నా జీవితంలోంచే వెళ్ళిపోతానంటావేమిటి?''

''నాకు నువ్వు కావాలి. కానీ నేను నీకు తగను''

''అంటే నువ్వూ తప్పుచేశావా?'' మళ్ళీ అతనే అతన్నాడు.

''యౌవ్వనోద్రేకంలో ప్రేమించామనుకొని భ్రమపడి కేవలం కామంలో నాశనం చేసుకొంటాం. అందులో నేనే మొదటివాడినని అనుకున్నాను. కేవలం తప్పే కాదు దానికి ప్రతిఫలాన్ని కూడా పొందాను'' ఎటో ఆకాశంలోకి చూస్తూ అంది.

''నువ్వేకాదుగా నేనూ పొందాను. కానీ రూపాలు తేడా అయివుండొచ్చు. ఇంతకీ ఆ ప్రతిఫలం ఆడామగా?'

''నీకు అసహ్యంగా లేదు. ఇంకా ఆడా, మగా అని అడుగుతున్నావు''

''నీ పాపకు తండ్రిని నేనే అని ఎందుకు అనుకోకూడదు. ప్రతిఫలాలు మన గత జీవితాన్ని గుర్తుచేసేవి. కానీ మన మనసుల్లో ఉన్నది — నాలో నువ్వు. నీలో నేను. నాకు నువ్వుకావాలి మధూ! అయినా నీ పాప పేరేమిటి?

''మీ జబ్బు పేరేమిటి?'' వస్తున్న నవ్వును మునిపంట నొక్కి అడిగింది మాధురి.

''ముందు నా ప్రశ్నకు జవాబు కావాలి.''

''తర్వాతే అడిగినా ముందు నా ప్రశ్నకు జవాబుచెప్పు.''

''లేడీస్ ఫస్ట్ అన్నారు. నువ్వే ముందు చెప్పు''

''చెప్తాను కళ్ళు మూసుకో'' ఆనందంతో ఆమె కళ్ళు మెరుస్తున్నాయి.

''ఊ త్వరగా చెప్పు'' కళ్ళు మూసుకొని అడిగాడు.

''ప్రేమ'' అంది.

''అయితే నేను చెప్తున్నా విను''

''ఊ... త్వరగా''

''అనురాగం''.

''నీ పాపకి తండ్రెవరు?''

''నీ అనురాగపు జబ్బుకి కారకులెవరు?''

''ఉన్నాడులే ఒక పిచ్చి సునీల్''

''అలానే నా జబ్బుకి ఓ పిచ్చి మాధురి''

''నేను అప్పుడే కనిపెట్టానులే నీ సంగతి. అది నాటకమని''

''మరి ఎందుకేడ్చావ్?''

''అది నాటకమని తెలిసినా ఊహలో కూడా నేను ఆ సంగతి భరించలేను నీల్.''

''నేను నిజమే అనుకున్నాను మొదట. కానీ తర్వాత గుర్తొచ్చింది ఈరోజు ఏప్రిల్ ఫస్ట్ అని. నువ్వు నాకు కావాలి మధూ!''

''నీల్ నిన్ను వదిలి ఉండలేను. నిజం'' కళ్లతో చెప్పింది మాధురి.

మాధురిని అలానే అక్కున చేర్చుకొని కళ్ల మీద మెత్తగా ముద్దు పెట్టుకున్నాడు సునీల్.

ఇద్దరూ ఒకళ్ళనొకళ్ళు చూసుకుంటూ గట్టిగా నవ్వుకున్నారు.

నవ్వుకుంటున్న ఆ జంట కథ పరుగుపరుగున చుక్కలతో చెప్పాలని చంద్రుడు మబ్బుల వీధిల్లో అదృశ్యమయ్యాడు.

## ఏ రూపాయి!

''బజారుకెళ్ళి ఈ రూపాయితో కూరలు, ఈ రూపాయితో నూనె తీసుకు రండి'' అని పంపింది.

ఓ అరగంటయ్యాక ఆయన చెమటలు కక్కుతూ ఇంటికొచ్చాడు. ఆవిడ సంతోషంగా ''తెచ్చారా'' అంది.

ఏ రూపాయితో కూరలో, ఏ రూపాయితో నూనో మర్చిపోయాను. అడిగి మళ్ళీవెళ్దామని'' అంటూ నసిగాడాయన.

ఆర్.మురళి
హిందూపురం

